

# సీతా-పతి

**వి.వి.సుబ్బరాజు**

**ఒకటవ తారీఖు, జీతాల రోజు. జీతం అందుకున్నాను. పట్టుకు వచ్చి మా ఆవిడ సీతామహాలక్ష్మి ఉరఫ్ సీతాలు చేతిలో పెట్టాను. లెక్క పెట్టుకుంది. మళ్ళా లెక్క పెట్టుకుంది. నా వంక అనుమానంగా గుర్రుగా చూసింది.**

నేను నేల చూపులు చూస్తూ నిలబడ్డాను.

"ఐదు వందలు తగ్గా యేం?" అంది. బుక్కయి పోయాను.

"నా జేబు కర్చుకి వుంచు కున్నాను" అన్నా కాస్త జంకు తూనే.

సీతాలుకి కోపం వచ్చేసింది.

"ఏమిటీ? మీ జేబు కర్చుకి ఐదు వందలా? అసలు మీకు కర్చేమిటి? ప్రక్క వీధిలో ఆఫీసు. మీకు ఏ వెధవ అలవాట్లు లేవు గదా! ఇక కర్చేమిటి?" అంటూ నిలేసింది.

"అది కాదు జస్టు జేబులో వుంచుకుంటా నంతే!" అన్నాను నసుగుతూ.

"అలా కుదరదు. మీ వెర్రిమొగం చూసి ఏ తలమాసిన వెధవో అప్పుదుగుతాడు, వాడికి ధారోసి చక్కా వస్తారు. నాకు తెలుసు"

"అబ్బే! అలా చేయనే సీతాలు. కాస్త సోగ్గా జేబులో వుంచుకుంటానంతే" అన్నాను అలంకరణార్థం అన్నట్టుగా.

"సోగ్గా రెండు వందలు జేబులో వుంచుకోండి. బార్లకి వెళ్ళకండి. రెస్టారెంట్లకి వెళ్ళకండి. పేకాడకండి. ఎవరికీ అప్పు పెట్ట కండి" అంటూ రెండు వందల జాగర్తలు చెప్పి, నా దగ్గర నుంచి మూడు వందలూ లాగేసింది. బ్రతుకు జీవుడా అని బయట పడ్డాను.

❊ ❊ ❊

మీది లవ్ మ్యారేజా? ఎరేంజ్డ్ మ్యారేజా? అని మీరడిగితే అది సగం, ఇది సగం అని చెప్పాలి. అదేమిటని ఆశ్చర్యపడకండి. అదె లానో చెబుతాను.

మా సీతాలు ఎవరనుకున్నారు? మా వెంకులు మామయ్య ఏకైక సంతానం. వెంకులు మామయ్య అంటే మా అమ్మకు స్వయానా అన్నగారు. నా చిన్నప్పుడు సీతాలు

"బాచి బావా! బాచి బావా!" అంటూ తోకలా నా వెంట తిరిగేది. బొమ్మల పెళ్ళి ఆటలలో కూడా నా పక్కన పెళ్లాం సీట్లో తాను తప్ప మరొకరిని నా పక్క కూర్చోనివ్వలేదు. నేను ఏ ఆడపిల్లతో మాట్లాడినా, నాతో ఏ ఆడపిల్ల చనువుగా వున్నా వాళ్ళతో సివంగిలా యుద్ధానికి వెళ్ళిపోయేది. 'చింతపల్లి' వూళ్ళో పిల్లలంతా 'బాచిగాడి పెళ్ళాం సివంగి సీత" అంటూ మమ్మల్ని ఆట పట్టించేవారు. మా సీతాలు ఆడా మగా తేడా లేకుండా ఎవరితో నైనా దెబ్బలాటకు 'సై' అన్నట్టుగా వుండేది. నన్ను కనిపెట్టుకుని వుండేది. తనని తప్పించుకు తిరగడానికి నేను నానా అవస్థలు పడేవాడిని. అలా మా బాల్యం గడిచిపోయింది.

ఆ తరువాత మా నాన్నకు రామవరం బదిలీ అయ్యింది. దాంతో నేను మళ్ళీ చింతపల్లికేసి వెళ్ళలేదు. నా చదువు పూర్తయ్యింది. ఉద్యోగం వచ్చింది. ఇంక పెళ్ళి అంది మా అమ్మ. అదీ సీతాలుతో అనేసరికి నా పై ప్రాణాలెగిరిపోయాయి.

"నల్లగా వుంటుంది. లావుగా వుంటుంది. చదువు లేదు. పల్లెటూరు గబ్బిలం, రౌడీ టైపు నేను చేసుకో"ననేశాను. మా నాన్నకూడా నాకు సపోర్టు చేశారు. కానీ అమ్మ మాత్రం "మా వెంకులు అన్న కూతురు నా కోడలు కావలసిందే" అని పట్టుబట్టింది. మా నాన్నా, నేనూ కుదరదు గాక, కుదరదు పొమ్మన్నాము. అదే ముక్క వెంకులు మామయ్యకు కబురు చేశాము.

ఆ రాత్రే మా సీతాలు ఏం చేసిందను కున్నారు? ఇంట్లో వున్న లీటరు ఎండ్రిన్ డబ్బా గడగడా తాగేసి –

"బాచి బావను పెళ్ళాడకపోతే నాకీ బతుకే వద్దు" అని తెగేసి చెప్పేసింది. ఊళ్ళో జనం లబోదిబోమంటూ సీతాలుని పట్నంలో పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్ళి ప్రాణాలు దక్కించారు. ఆ పైన మా అమ్మ తరపు బంధు బలగమంతా కట్టగట్టుకుని మా యింటి మీదికి వచ్చి పడ్డారు.

మా అమ్మకు బలం పెరిగిపోయింది. "ఒరేయ్ బాచీ మన సీతాలు నీ కోసం యమ ధర్మరాజుతోనైనా జయించుకు రాగల సతీ సావిత్రిలాంటి మహాపతివ్రతరా! నా మాట వినరా సుఖపడతావు" అంది రాగాలు తీస్తూ.

సీతాలు ఎండ్రిన్ సాహసంతోటి మా నాన్న సైలెంట్ అయిపోయాడు. నేను ఒంటిగాణ్ణయి పోయాను. ఇక బంధు బలగం నన్ను చుట్టేశారు.

"మీ వెంకులు మామయ్యకి పుట్టి చేసుంది. మందువాలోగిలుంది. కోళ్ళున్నాయి. దూడలున్నాయి. గొర్రెలున్నాయి, బర్రెలున్నాయి. అమాం బాపతు పది లక్షలకు తక్కువ కాకుండా నీకే ముడుతుంది. ఇంత భారీగా గిట్టుబాటు మన బంధువుల్లో నీకే దక్కుతుంది. నీదే రికార్డు" అనేశారు.

"నువ్వు దక్కకపోతే ప్రాణాలే అక్కర లేదనేంతగా ప్రేమించిన భార్య దొరకడం నిజంగా నీ అదృష్టంరా" అన్నారు నా సావాస గాళ్ళు. నాకూ నిజమేననిపించింది. కాస్త గర్వంగా కూడా ఫీలయ్యాను. అలా సీతాలు నా పెళ్ళామయ్యి కూర్చుంది.

నేను సీతాలుని ప్రేమించలేదు. తానే నన్ను ప్రేమించింది. కనుక సగం లవ్వు మారేజి. ఇక పెద్దలు కుదిర్చిన పెళ్ళా? అంటే నాన్నకు ఇష్టం లేకపోయినా అమ్మ మాత్రమే ఇష్టపడి చేసిన పెళ్ళి కనుక సగం అరేంజ్డ్ మ్యారేజి అనాలి.

పెళ్ళిపీటల మీద నుంచి దిగిన వెంటనే మా వెంకులు మామయ్య నా రెండు చేతులూ పట్టుకుని "అల్లుడా! సీతాలు నా ఒక్కగానొక్క బిడ్డ. దాన్ని ప్రాణంలా పెంచాను. దానికి ఎదురు చెప్పకుండా కంటి రెప్పలా సాక్కో. దానికి నువ్వంటే వల్లమానిన ప్రేమ. దానికి ఏమాత్రం కష్టం తోచినా ప్రాణం తీసుకోవ డానికి కూడా వెనుకాడదు. మొండిది జాగర్తరా బాబూ!" అంటూ నా గెడ్డం, కడుపు పట్టుకుని ప్రాధేయపడ్డాడు. వెంకులు మామయ్య బేలతనం చూసి జాలిపడిపోయి సీతాలుని జాగర్తగా కష్టం కలగకుండా చూసుకుంటానని మాటిచ్చేశాను. ఒక్కమాటలో చెప్పాలంటే పెళ్ళిపీటల మీద నుంచి దిగేసరికి నా జుట్టు సగం సీతాలు చేతిలోకి వెళ్ళిపోయింది. ఇంకా సగం జుట్టు మిగిలింది గదా అంటారా? ఆ ముచ్చటా చెబుతాను.

"ఫస్టు ఇంప్రెషన్ ఈజ్ బెస్టు ఇంప్రెషన్" అన్నారు గదా పెద్దలు. తొలిరాత్రి మా సీతాలు దగ్గర ఎలా మసులుకోవాలో ముందుగానే ప్లాను వేసుకున్నాను.

తొలిరాత్రి మా సీతాలు సిగ్గుపడుతూ నేల చూపులు చూసుకుంటూ తెల్లచీర కట్టుకుని, మల్లెపువ్వులు పెట్టుకుని పాల గ్లాసుతో వచ్చే సరికి నాకు మూర్ఛ వచ్చినంత పనయ్యింది. సీతాలులో ఇంత అణకువ, వినయవిధేయత

## పుస్తకాలు

### కొల్లేరు

ఎస్.ఆర్. భల్లం.
53 పేజీలు
వెల : రూ. 25/-
కాపీలకు విశాలాంధ్ర బుక్ హవుస్. హైదరాబాద్.
రచయిత ఫోన్ నెం.
08818-229998/94403-09536




ఉత్తమ కవిగా అవార్డు మరెన్నో సాహితీ సంస్థల సత్కారాలు పుష్కలంగా పొందిన ఎస్.ఆర్. భల్లం, పశ్చిమ గోదావరి జిల్లాలోని "కొల్లేటి" సరస్సుతో గల తన ఆత్మీయతాను బంధాన్ని, కొల్లేటి చాంతాడు లాంటి కవితామాలతో అలంకరించారు. ఒకప్పుడు 260 చ. మైళ్ళ విస్తీర్ణంతో కళకళలాడిన కొల్లేరు, ఇప్పుడు కాలుష్యపు కుళ్ళుతో కుచించుకు పోయిన తీరు కవిని ఎంతగానో కలతకు గురి చేసింది. అందుకే కొల్లేరంటే నీటి కుప్పకాదని, మమతల తెప్ప అనీ అంటారీయన. 'కొల్లేరు లేకుండా నేను లేను' అంటారు. కొల్లేటి నీటి 'చీరకు కొంగల బారులే బోర్డరు'గా వర్ణించిన రచయిత 'కొల్లేరు ఒక నిర్మల నిర్దిష్ట నీటి చరిత్రకి నిలువెత్తు సాక్ష్యంగా' పేర్కొన్నారు. కొల్లేటి గుండె గూట్లో నేను ఒక 'కొంగై వాలనప్పుడు కవిత్వం పస్తులుంటుందని' అంటారు. 'నూరు పల్లెల పచ్చల పతకం కొల్లేరు'. కొల్లేరు నా తల్లి పేరు. కొల్లేటికి నా కవిత్వం... కన్నీటి అభిషేకం అంటారు. ఈ రకంగా కొల్లేటి సరస్సును తన జీవితంలో పదుగు పేకల్లా అల్లుకొని సాగించిన ఈయన రచన ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది.

**– నారాయణ జె.**

## ప్రకటనల్లో బిజీ బిజీ!



భూమిక ఇప్పుడు సినిమాల్లో కన్నా ప్రకటనల్లో బిజీబిజీగా గడుపుతోంది. బాలీవుడ్‌లో 'తేరే నామ్' హిట్టవడంతో సరైన ప్లానింగ్ లేక అవకాశాలు చేజార్చుకున్న భూమిక సంగతి ఏమవుతుందోనంటూ ఆమె అభిమానులు ఆందోళన పడ్డారు. అయితే అందంతో పాటు తెలివినీ ప్రదర్శించి భూమిక యాడ్స్‌లో కనిపించబోతోందట!

లున్నాయా? అని బోలెడు ఆశ్చర్యం, ఆనందం కూడా కలిగాయి.

మా సీతాలు ఐదో క్లాసు దాటలేదు. నేను డిగ్రీ చదివాను. నెలకు ఎనిమిది వేల జీతగాణ్ణి. అంచేత బోల్డంత బిల్డప్ ఇచ్చేశాను. మా పెళ్ళికి ఫ్రెండ్సు, కోలీగ్స్ యిచ్చిన కానుకలు, గ్రీటింగ్స్ గట్రా చూపించి నా ఫ్రెండ్సు గురించీ, వాళ్ళకు నాపై ఉన్న అభిమానం గురించి మాంచి బిల్డప్ ఇచ్చాను. ఇంకా మా ఆఫీసు, నా ఉద్యోగం, నేను కట్టబోయే ఇల్లు, పుట్టబోయే కొడుక్కి పెట్టబోయే పేరు ఇలా తెగ రెచ్చిపోయి చెప్పేశాను.

మా సీతాలు నా మాటల్ని నోరెళ్ళబెట్టి వింది. పెద్ద పెద్ద కళ్ళు చేసుకుని నన్నో గొప్పోడి లెక్కన చూసింది. టపీమని నా కాళ్ళ మీద పడిపోయి "నువ్వు నాకు భర్తగా దొరకడం నా. జన్మజన్మాల పుణ్యం బావా!" అనేసింది. నాకు వెయ్యి ఏనుగుల బలంతో పాటుగా పెద్ద ఏనుగునెక్కినంత సంబరం కలిగింది. పర్వాలేదు యిక సీతాలు మన్ని మాంచి రెస్పెక్టుగా చూస్తుంది. పూర్తిగా మన చెప్పు చేతల్లోనే వుంటుంది, మా బాగా మేనేజ్ చెయ్య గలిగాననుకున్నాను. నా తెలివికి నేనే మురిసి పోయాను. కథ ఇంకా అవ్వలేదు. అసలు మలుపు ముందుంది.

ఆ తరువాత ముద్దూ ముచ్చటా, సరసం సల్లాపం అనక నిద్రలోకి జారుకున్నాం. అర్ధరాత్రి దాటినాక నాకు మెలుకువ వచ్చింది. మా సీతాలు నన్ను చుట్టుకొని నిశ్చింతగా నిద్రపోతోంది. పల్లెటూరు గదా! ఎటాచ్డ్ బాత్‌రూమ్‌లు టాయిలెట్‌లు గట్రా వుండవు. అలికిడి కాకుండా మా సీతాల్ని తప్పించుకుని లఘుశంక తీర్చుకోవడానికి ఆరు బయట మల్లెపందిరి కిందికి వెళ్ళాను. నా పని పూర్తి చేసుకుని వెనక్కి తిరిగేసరికి 'దెయ్యం' మల్లెపందిరి కింద ప్రత్యక్షమయ్యింది. తెల్లని భయంకరమైన ఆకారం మీది మీదికి వచ్చేస్తోంది. ఒక్కసారిగా నా గుండెలు జారిపోయి కెవ్వున అరచి స్పృహ తప్పి పడిపోయాను.

స్పృహ వచ్చేసరికి మా కార్యం గదిలో మంచంమీదున్నాను. నా తల సీతాలు వడిలో వుంది. సీతాలు నా ముఖం మీద నీళ్ళు జల్లి సేవలు చేస్తోంది.

నేను కంగారుగా 'దెయ్యం దెయ్యం' అన్నాను.

"చాల్లే! ఎవరైనా వింటే నవ్వి పోతారు. నీ వెనుక నేనూ బయటకు వచ్చాను. నన్ను చూసి దెయ్యం దెయ్యం అంటూ కేకలు పెట్టావు. ఎవరూ వినలేదు సిగ్గు సిగ్గు ఇక పడుకో" అంది కసురుతూ.

నా హీరో బిల్డప్ అంతా గాలి బుడగలా పేలిపోయింది. నా జుట్టు పూర్తిగా సీతాలు చేతిలోకి వెళ్ళిపోయింది. అయ్యో పాపం! బావిగాడని జాలిపడిపోకండి! ఇక్కడో చిన్న మలుపుంది.

❋ ❋ ❋

ఆ రోజు ఆఫీసు నుంచి బయటకు వచ్చేసరికి ఒక్కసారిగా కుండపోతగా వర్షం ప్రారంభమయ్యింది. వేసవి ఎండలు మాడ్చి మాడ్చి చంపుతున్నాయి. అనుకోకుండా వచ్చిన వర్షానికి నా మేను పులకించిపోయింది. నీడలోకి వెళ్ళబుద్ధికాలేదు. హాయిగా వర్షంలో తడుస్తూ ఆనందంగా ఇల్లు చేరాను.

వర్షంలో తడిసి ముద్దయిపోయి వచ్చిన నన్ను చూసి మా సీతాలు కంగారు పడిపోయింది.

"అయ్యో ఇదేమిటి? ఇలా తడిసి వచ్చారు? ఎక్కడైనా ఆగి వర్షం వెలిసిన తరువాత రావచ్చును గదా!" అంది.

"టిఫిన్ చల్లారినాక వస్తే నువ్వు కోప్పడతావని" అన్నాను నసుగుతూ.

"చాల్లెండి ఎవరైనా వింటే నవ్విపోతారు. ముందు ఆ గుడ్డలు మార్చుకోండి" అంటూ లుంగీ, తువ్వాలు తీసుకువచ్చి అందించింది. నేను బట్టలు మార్చుకునేసరికి వేడివేడి పకోడీల ప్లేటు నా ముందుంచింది. ఇంకా నా తలమీద మిగిలి వున్న తడిని తన పమిటి కొంగుతో తుడుస్తూ –

"ఇలా అయితే ఎలా బావా? నీతో వేగేది. చిన్నపిల్లాడికన్నా అధ్వాన్నం అయిపోతున్నావు" అంటూ ప్రేమగా తన అక్కున చేర్చుకుని నుదుటిమీద ముద్దు పెట్టుకుంది. నేను నిజంగా తనకి భయపడి వర్షంలో తడిచి వచ్చాననుకుంది పాపం సీతాలు. ఏమైనా ఆడవాళ్ళు మగవాళ్ళంత తెలివిగలవాళ్ళు కాదు. నటించి సేవలు చేయించుకుంటారు మగవాళ్ళు. మా సీతాలు వళ్ళో పసివాడిలా సేద తీర్చుకోవడం నాకు ఆనందంగానే ఉంది.

ఏమైనా సంసారం అన్నాక భర్త మాట భార్య వినాలి. భార్య మాట భర్త వినాలి. నా పేరు మీరు మార్చిపిలిచినా సంతోషమే. ❋

